RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 226 ISSUE NO : 226 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, మార్చి,4, 2026 Wednesday, March,4, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## ఇరాన్‌లో ఉద్రిక్తతలు..

### ప్రధాని మౌనాన్ని వీడాలి: రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి,03:** ఇరాన్ అధినేత అయతుల్లా ఖమేనీ మరణంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనాన్ని వీడాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇలాంటి పరిణామాలను ఖండిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకప క్షంగా జరుగుతున్న దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులను ఖండించాలని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో మౌనం దాలిస్తే ప్రపంచంలో భారత్ స్థాయిదిగజారే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్‌కు ఇజ్రాయెల్, అమెరికాలకు మధ్య ఘర్షణలు మరింత విస్తృత మయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇది మధ్య ప్రాచ్యాన్ని మరింత అస్థిరతలోకి నెడుతుందని చెప్పారు. భారతీయులతో సహా అక్కడ కోట్లాది మంది అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. భద్రతా పరమైన భయాలు ఉన్నప్పటికీ ఒక దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడం పరిస్థితిని మరింత దిగజారుస్తుందని రాహుల్ గాంధీ హెచ్చరిం చారు. చర్చలు, సంయమనంతోనే శాంతి స్థాపనకు బాటలు పరచగలుగుతామని చెప్పారు. నైతికత విషయంలో భారత్ స్పష్టంగా ఉండాలని రాహుల్ గాంధీ అన్నారు.

### హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో..

## రూ.70 కోట్ల అవినీతి?

**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరోసారి వార్తల్లోకి ఎక్కింది. హెచ్‌సీఏలో రూ.70 కోట్ల అవినీతి జరిగిందంటూ క్రికెట్ సంఘాలు ఆరోపిస్తున్నాయి. విశాఖ ఇండస్ట్రీస్‌కు రూ.70 కోట్లు చెల్లించారని మండిపడుతున్నాయి. తాజాగా ఈ అంశంపై హెచ్‌సీఏ ప్రెసిడెంట్ స్పందించి.. చెల్లింపుల వెనుక తన ప్రమేయం ఏమీ లేదని చెప్పుకొ చ్చారు. దీంతో మంగళవారం సికింద్రబాద్‌లోని జింఖానా మైదానంలో గందరగోళం చోటుచేసుకుంది. రూ.70 కోట్ల కుంభకోణం ఆరోపణల నేపథ్యంలో హెచ్‌సీఏ ప్రెస్‌మీ ట్‌ను క్రికెట్ సంఘాలు అడ్డుకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన జింఖానా మైదానికి చేరుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌ను వరుస వివాదాలు వెంటాడుతున్నాయి. గతంలో ఐపీఎల్ మ్యాచ్ టికెట్ల అంశం, ఆ తర్వాత ఫేక్ బర్త్ సర్టిఫికెట్స్‌తో కొందరికి అవకాశాలు ఇస్తుందనే ఆరోపణలు, తాజాగా రూ.70 కోట్ల కుంభకోణం వార్తలు విస్తృతం కావడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది.

## 99 డేస్ యాక్షన్ ప్లాన్..



### సీఎం రేవంత్ రెడ్డితో కలెక్టర్ల సమావేశం..



**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ప్రారంభమైంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యం తో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రా ష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోంది ఈ నేపథ్యంలో రాష్ట్ర సచి వాలయంలో జరుగుతున్న సదస్సులో పరిపాలనలో వేగం, సమన్వ యం, లక్ష్య సాధనపై కలెక్టర్లకు సీఎం కీలక దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎస్ కె.రా మకృష్ణారావు ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలతో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకోవడానికి వీలుగా కలెక్టర్లందరూ తమ జిల్లాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతోఈ సదస్సుకు హాజరైన ట్లు తెలుస్తోంది. తమ ప్రభుత్వం పనితీరుకే ప్రయార్టీ ఇస్తామని బాగా పని చేసిన కలెక్టర్లకు ప్రమోషన్లు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అనేక సందర్భాల్లో చెబుతూ వచ్చారు. ఈ మేరకు ఏసీ రూములు వదిలి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశం చేయబోతున్నట్లు తెలుస్తోంది.

### తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే

## అత్యధిక విద్యుత్ డిమాండ్

### డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రం మరోసారి తన ప్రగతిని చాటుకుంది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు మంగళవారం ఉదయం 11:01 గంటలకు నమోదైన 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాయి. ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర విద్యుత్ సంస్థ చరిత్రలోనే గరిష్ట డిమాండ్‌ను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసి నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్తు రంగంలోని ఉన్నతాధికారులు, యావత్ సిబ్బందికి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశా రు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ‘ఈ మైలురాయి తెలంగా ణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, మరియు అద్భుత సమన్వయా నికి నిదర్శనం అని ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్న రాష్ట్రం అ యినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను సమానంగా లేదా అధిగమిం చేస్థాయికి చేరుకున్నాం అని హర్షం వ్యక్తం చేశారు. 18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రం, సుమారు 19,900 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను నమోదు చేసిన మధ్యప్రదేశ్, అలాగే 19,600 – 20,600 మెగావాట్ల మధ్య గరిష్ట డిమాండ్ నమోదైన రాజస్థాన్ వంటి పెద్ద రాష్ట్రాలకు సమానంగా నిలిచింది అన్నారు.



### సంక్షేమ పథకాల అమలులో

## అంకితభావం అవసరం

### కొత్త కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం

**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లోకి లొంగిపోయిన మావోయిస్టులు..



### మహేశ్ కుమార్ గౌడ్ క్లారిటీ..!


**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** లొంగిపోయిన మావోయిస్టులపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ‘నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారు. ఆపరేషన్ కగార్‌ను మేం మొదటి నుంచి వ్యతిరేకించాం. పాకిస్తాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోడీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదు. వాళ్ల సిద్ధాంతంతో మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రజల కోసం పోరాడిన వాళ్లపైగౌరవం ఉంటుంది. మేమయినా,మావోయిస్టులు అయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశాం. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే ఆహ్వానం పలుకుతాం. ప్రస్తుతానికైతే మేం ఎవరిని అడగలేదు’ అనిమహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతకుముందు బీఆర్ఎస్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ కోసం పని చేసిన వాళ్ళను బీఆర్ఎస్ ఏనాడూ గౌరవించలేదని అన్నారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తాం. కార్పొరేషన్ పదవులపై కసరత్తు జరుగు తోంది. పినరయివిజయ్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి సమాధానం చెప్పారు. రాజకీయాలకోసమే పినరయి విజయ్ మాట్లాడుతున్నాడు

## రాష్ట్ర ఆర్థిక స్థితిపై వాస్తవాలు బయటపెట్టండి..



### సీఎంకు కిషన్‌రెడ్డి లేఖ..!

**హైదరాబాద్,మార్చి,03,తెలంగాణ దిశ :** రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ మేరకు కిషన్ రెడ్డి మంగళవారం సీఎంకు బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీతన మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలను ఇచ్చిందని ఈ హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఖజానాలో లంకెబిందెల కు బదులు ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ మీరిచ్చిన హామీల అమలు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారని విమర్శించారు. రాష్ట్ర ఖజానా గురించి ఇలా మాట్లాడిన మీరే ఇటీవల ఓ సభలోమాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీరుమాట్లాడిన తీరు చూస్తుంటే రాష్ట్ర ఖజానా నిల్.. కాంగ్రెస్ నేతల జేబులు ఫుల్ అనేలా పరిస్థితి తయారైందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని లేఖలో పేర్కొన్నారు.



## బిగ్ రిలీఫ్..!

### చమురు కొరతను ఖండించిన ప్రభుత్వ వర్గాలు..

**న్యూఢిల్లీ,మార్చి,03:** ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో దిగుమతులపై ఆధారపడే భారత్‌లో చమురు కొరత ఏర్పడింది..ముడి చమురు దిగుమతి నిలిచిపోవడంతో.. చమురు నిల్వలు తగ్గి.. భారత్‌లో పెట్రో ఛార్జీల పెరుగుదలకు దారి తీయవచ్చు అనే భయాందోళనలు నెలకొన్న వేళ.. చమురు కొరతను ఖండించాయి కేంద్ర ప్రభుత్వ వర్గాలు.. హోర్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాపై ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పటికీ, భారతదేశం ఇంధన భద్రత పరంగా సౌకర్యవంతమైన స్థితిలో ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు వెల్లడించారు. నేషనల్ మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ వర్గాల ప్రకారం, భారతదేశం ముడి చమురు సరఫరాలో 60 శాతం హోర్ముజ్ జలసంధి కాకుండా ఇతర మార్గాల ద్వారా పొం దుతోంది. కేవలం 40 శాతం సరఫరాలే ఆ కారిడార్ ద్వారా వస్తున్నాయని తెలిపారు.. అంతేకాదు.. ప్రస్తుతం దేశంలో పెట్రోల్, డీజిల్ వంటి ఉత్పత్తులతో కలిపి 3 నుండి 4 వారాల వరకు సరిపడే ముడి చమురు నిల్వలు ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఎల్పీజీ, ఎల్ఎన్జీ సర ఫరా విషయంలో కూడా భారత్ సౌకర్యవంతమైన స్థితిలోనే ఉందని తెలిపారు. ఆ కారిడార్ ద్వారా వస్తున్నాయని తెలిపారు.. అంతేకాదు.. ప్రస్తుతం దేశంలో పెట్రోల్, డీజిల్ వంటి ఉత్పత్తులతో కలిపి 3 నుండి 4 వారాల వరకు సరిపడే ముడి చమురు నిల్వలు ఉన్నా యనిప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారుగా భారత్ విదేశీ చమురు దిగుమతులపై ఆధారపడుతున్నప్పటికీ, తక్షణ కొరత పరిస్థితి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి

## - రోడ్ల వెంట చెత్త, నిర్మాణ వ్యర్థాలు పారబోసే వారిపై కఠిన చర్యలు
## - కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 03, (తెలంగాణ దిశ)** :ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలుపై కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని పెంచాలని స్పష్టం చేశారు. వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన ముద్రిత సమాచార పుస్తకాలను అందించాలని ఆదేశించారు. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యంవ్యవసాయ పంప్ సెట్లకు బదులుగా సోలార్ పంప్ సెట్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం ద్వారా వచ్చే ఆదాయంపై గ్రామాల వారీగా అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు వెల్లడిగ్రామ, వార్డు సభల్లో కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని సూచించారు. వైద్య సేవల బలోపేతంరాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలని ఆదేశించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు రిఫర్ చేసే విధానాన్ని పాటించాలని తెలిపారు. సాంకేతికత వినియోగంపై దృష్టిప్రతి ప్రభుత్వ పథకానికి లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) చేపట్టి అర్హులకు మాత్రమే లబ్ధి అందేలా చూడాలని సూచించారు. ఆసరా పింఛన్లలో ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా 3 లక్షల అనర్హుల పేర్లు తొలగించగలిగామని వెల్లడించారు. రవాణా, భద్రత చర్యలురవాణా శాఖ డేటాను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని, పాఠశాల బస్సులు, సరకు రవాణా వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల గుంతలు, ప్రమాదకర ప్రాంతాలపై సమాచారం అందించేందుకు వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఓఆర్ఆర్ పరిసరాల్లో కట్టడిఓఆర్ఆర్, సర్వీస్ రోడ్ల వెంట చెత్త, నిర్మాణ వ్యర్థాలు పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాహనాలను స్వాధీనం చేసుకుని జరిమానాలు విధించాలని ఆదేశించారు. విద్య, వ్యవసాయం రంగాలపై దృష్టి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ సిగరెట్ల వినియోగం జరిగితే యాజమాన్యాలే బాధ్యత వహించాలన్నారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలో సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని సూచించారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సరైన పంటలపై అవగాహన కల్పించాలని, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా యాప్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, నానో యూరియా ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శనల ద్వారా చూపించాలని ఆదేశించారు. వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేసి పంటల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే జిల్లాల వారీగా పంటల వైవిధ్యంపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. మొత్తంగా ప్రజా భాగస్వామ్యం, సాంకేతిక వినియోగం, పారదర్శకత, సమన్వయం ద్వారా ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.





# నివాస అనుమతితో వాణిజ్య నిర్మాణం

## - ఫిర్యాదు చేసిన పట్టించుకోని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు




**ఏఎస్ రావునగర్, మార్చి 03, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ జిఆర్ రెడ్డి నగర్ లో అక్రమ నిర్మాణాలు విస్తరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నివాస భవనానికి అనుమతి తీసుకుని వాణిజ్య భవనంగా నిర్మాణం చేపట్టిన ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా జమ్మిగడ్డ ప్రాంతంలోని జిఆర్ రెడ్డి నగర్ చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సుమారు 200 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి పత్రాల ప్రకారం ఇది నివాస నిర్మాణం కాగా, గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్, ఒక ఫ్లోర్ మార్టిగేజ్‌గా చూపించారని తెలిసింది. అయితే ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్‌లో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు మొదటి, రెండవ, మూడవ అంతస్తులు పూర్తిగా కమర్షియల్ వినియోగం కోసం అద్దెకు ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. అంతే కాకుండా కనీస సెట్‌బ్యాక్ కూడా లేకుండా నిర్మాణం జరగడం భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకరంగా మారవచ్చునని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలకు మార్టిగేజ్ విడుదల చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ, ఈ భవనానికి సంబంధించి మార్టిగేజ్ విడుదల చేయడం అనేక సందేహాలకు తావిస్తుంది. ఈ అంశంపై సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు పర్మిషన్ ఇచ్చేట ప్పుడు కఠిన నిబంధనలు విధించినప్పటికీ, అమలు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అనుమతుల ప్రకారం నిర్మాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరిని కోరారు. అలాగే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చట్ట ప్రకారం పన్నులు విధిస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా
# మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో పర్యటన





**మల్లాపూర్, మార్చి 03, (తెలంగాణ దిశ)** :ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నేత నెమలి అనిల్ కుమార్ బస్తీబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని బస్తీ వాసులకు నెమలి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రభాకర్ గౌడ్, శంకర్ గౌడ్, గణేష్ గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీకాంత్, అనిల్, భరత్, మల్లాపూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తండ్రా శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, సురేష్ గౌడ్, అశోక్ గౌడ్, అన్వర్, దాసరి సాయి, సాగర్, ప్రవీణ్, సూరి, హరి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్‌లో మౌలిక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశా


## - మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా, మార్చి 03, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశానని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని సిఎస్ నగర్, సింధూర్ కాలనీ వాసులు స్వర్ణరాజ్ శివమణిని ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్‌గా ఆయన చేసిన సేవలను అభినందిస్తూ కాలనీ ప్రజలు ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ సిఎస్ నగర్, సింధూర్ కాలనీల అభివృద్ధి కోసం తాను కార్పొరేటర్‌గా చేసిన కృషిని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కాలనీలలో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సదుపాయాల అంశాలను తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వీటి అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, ఆధునిక పార్కుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజాసేవను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. తనను కుటుంబ సభ్యుడిగా భావించి సన్మానించి నందుకు కాలనీల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ సిఎస్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామ్ రెడ్డి, సింధూర్ కాలనీ అధ్యక్షుడు చెంద్రారెడ్డి, ప్రతినిధి సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

## - కోదండ రామ్ ను కలసిన ఉప్పల్ పూర్వ టీజేఏసీ సభ్యులు





**ఉప్పల్, మార్చి 03, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ పూర్వ టీజేఏసీ సభ్యుల బృందం మంగళవారం ప్రొఫెసర్ కోదండ రామ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో సకల జనుల ఐక్య కార్యాచరణతో ఏర్పడిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేఏసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమం ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని సభ్యులు గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో భాగస్వాములైన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సబ్ కమిటీలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అదే విధంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు కాని ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం, ఆత్మగౌరవ గుర్తింపు కార్డు వంటి హామీలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా సబ్ కమిటీ ముందు బలంగా ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోదండరాం సానుకూలంగా స్పందిస్తూ ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడానికి తాను కట్టుబడి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ టీ-జేఏసీ ఉప్పల్ నియోజకవర్గ సభ్యులు ఏనుగు సీతారాం రెడ్డి, తాడూరి గగన్ కుమార్, విద్యాసాగర్ చారి, దుబ్బ కిషన్ ముదిరాజ్, బైరి భాస్కర్ గౌడ్, రవీందర్ రావు మరాట, బర్మోజు వెంకట చారి, పవన్ వజ్జ, శ్రీనివాస్ రెడ్డి సిహెచ్, వరుణ్ పగిడిపల్లి, లింగా రెడ్డి, బేరి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఘనంగా హోలీ సంబరాలు



**భువనగిరి, మార్చి 03, (తెలంగాణ దిశ)** : హోలీ పండుగను పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో రంగుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. కార్యకర్తలతో రంగులు చల్లుతూ, బ్యాండ్ మేళా నడుమ డాన్సులు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని వాడవాడలా బైక్‌లపై తిరుగుతూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక పరమార్థం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. హోలీ అనేది అన్ని రంగుల కలయికగా, సంతోషం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలంతా ఆనందంగా, ఐక్యంగా ఈ పండుగను జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. పట్టణంలో ఎక్కడ చూసినా రంగుల హర్షం కనిపించగా, యువత పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.శ్రీ

# చక్రిపురంలో ఘనంగా హోలీ సంబరాలు

**కుషాయిగూడ, మార్చి 03, (తెలంగాణ దిశ)** :చక్రిపురం కాలనీలో మంగళ హోలీ పండుగ సంబరాలను కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులతో పాటు కాలనీ వాసులు, పెద్దలు, యువత ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పాండు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అందరూ ఐక్యంగా కలిసి హోలీ సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌహార్దత పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.




# హోలీ పండుగ రోజున విషాదం

## - చెరువులో ఈతకు దిగిన ఇద్దరు యువకులు మృతి



**కుత్బుల్లాపూర్, మార్చి 03, (తెలంగాణ దిశ)** :హోలీ పండుగ రోజున విషాదం నెలకొంది. చెరువులో ఈతకు దిగిన ఇద్దరు యువకులు ఈత రాకపోవడంతో చెరువులో మునిగిపోయి దుర్మరణం పాలయ్యారు. సంఘటన నగర శివారులోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల రథం ప్రకారం స్థానిక విశ్వకర్మ కాలనీ చెందిన సంతోష్ కుమార్ కుమారుడు సాగర్, కృష్ణానగర్ కు చెందిన ఏసు కుమారుడు అభిషేక్ ( 17), విశ్వకర్మ కాలనీ చెందిన అజయ్, శ్రీరామ్ నగర్ చెందిన సిహెచ్ విగ్నేష్, విశ్వకర్మ కాలనీ చెందిన మేకల చత్రపతి లు మంగళవారం హోలి అనంతరం సూరారం పంతులు చెరువులో ఈత కొట్టడానికి వెళ్లారు. చెరువులో మిత్రులందరికీ స్నానం చేస్తుండగా ఈత కొట్టడం రాని సాగర్, అభిషేక్ లు చెరువులో మునిగిపోయారు. వారి మిత్రులు కేకలు వేయడంతో స్థానికులు సూరారం పోలీసులకు సమాచారం అందించారు. ఈత గాళ్ల సహాయంతో చెరువులో గాలించగా సాగర్, అభిషేకుల మృతదేహాలు లభించాయి. జరిగిన సంఘటన ప్రమాదవశాత్తు గానే చోటుచేసుకుందని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం సాగర్, అభిషేక్ ల మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సంపాదకీయం

## పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి..?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్బీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# హెచ్‌బి కాలనీలో ఘనంగా హోలీ సంబరాలు







**హెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 03, (తెలంగాణ దిశ) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలో మంగళవారం హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పలు కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలతో కలిసి రంగుల హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు ఆ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా రామ్ ప్రదీప్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సఖ్యత, సోదరభావం, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హోలీ పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించే సాంప్రదాయ పండుగగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆనందంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకులోనిగుట్ట

## హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షణ







**కీసర,మార్చి 03, (తెలంగాణ దిశ) :** ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి దాయర వెంకులోనిగుట్టలో వెలసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ, పల్లకి సేవ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి పౌర్ణమి రోజున జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. మంగళవారం పౌర్ణమి శుభ తిథి హోలీ పర్వదినాన సాక్షాత్తు లక్ష్మీ అమ్మవారి జయంతి యోగం రోజున ఉదయం ఐదు గంటలకు గిరి ప్రదక్షణ ప్రారంభమైంది. వేదోత్తములు ఆదిత్య శర్మ, శ్రీనివాస్ శర్మ మార్గదర్శనంలో స్వామి వారి విశేష పూజలు, అనంతరం పల్లకి సేవతో గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. గిరిప్రదక్షిణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, శ్రీ సాయిధామం దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద ప్రభూజీ స్వామి వారు హాజరయ్యారు. వీరితో పాటు గిరి ప్రదక్షణలో అశేష భక్తజనం తమ ఆటపాటలు, భజనలు, భక్తి గీతాలతో స్వామి వారి గోవింద నామా స్మరణతో వెంకులోనిగుట్ట గిరులు మార్మోగాయి. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన వెంకులోనిగు ట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులను ప్రముఖులు ప్రశంసించారు. గిరి ప్రదక్షిణానంతరం వేదోత్తములు ఆదిత్య శర్మ, శ్రీనివాస్ శర్మలచే శ్రీ లక్ష్మీ అమ్మ వారి జయంతి యోగం శుభ తిథి సందర్భంగా విశేష లక్ష్మీ పూజ ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మీ అమ్మవారికి గవ్వలతో అభిషేకించిన అనంతరం శ్రీశ్రీశ్రీ రామానంద స్వామీజీ, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా భక్తులందరికీ పంపిణీ చేశారు. లక్ష్మీ గవ్వలు ప్రతి ఇంట్లో ఉండడం అష్ట ఐశ్వర్య సిద్ధికి మూల కారణమని అలాంటి మహిమాన్విత గవ్వలు పొందడం భక్తుల అదృష్టమని వేద పండితులు తెలిపారు. భక్తులందరికీ లక్ష్మీ అమ్మవారి గవ్వలు పొందే భాగ్యం దొరకడం చాలా అదృష్టమన్నారు. స్వామి వారి పూజా సేవలలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కెఎల్ఆర్ ఇండస్ట్రియల్ పార్కు అసోసియేషన్ సభ్యులు శంకర్ రెడ్డి,కామేశ్వరరావు, మన్నె ఇంజ నీరింగ్ కంపెనీ నుండి మన్నె ప్రగతి, సిహెచ్ వెంకటేశ్వర రావు, అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మెన్



శిరీష కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కందాడి అంజిరెడ్డి, కీసర సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు, నాయకులు అప్పంగారి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిహెచ్ఎంసి అడిషనల్ మున్సిపల్ కమిషనర్లు గంగన్న, సురేష్ రెడ్డి, నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మంచాల ప్రవీణ్, ఆలయ బోర్డు వైస్ చైర్మన్లు కామసాని బాల్ రెడ్డి, గరుగుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గాడి రాము, కార్యవర్గ కార్యదర్శులు రామిడి రాజిరెడ్డి, కందాడి పురుషోత్తం రెడ్డి, ట్రస్టు సభ్యులు కామసాని శ్రీనివాసరెడ్డి, వరగంటి నగేష్ , కాంటేకర్ చందులాల్, పరుశు రాం, దేగల సుధాకర్, చొక్కపురం శ్రీరాములు, గరుగుల బాల నరసింహా, గోక బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కుషాయిగూడలో అనుమతి లేని

# కట్టడాల కలకలం

## టౌన్ ప్లానింగ్ నిర్లక్ష్యంపై సందేహాలు

### ఉప్పల్ జోనల్ కమిషనర్ వెంటనే చర్యలు కోరుతున్న స్థానికులు




**చర్లపల్లి డివిజన్ ద్వారకాపురి కాలనీలో జోరుగా అక్రమ నిర్మాణాలు**

**- టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిలువెత్తు సాక్ష్యం.?**

చర్లపల్లి, నవంబర్ 17, (తెలంగాణ దిశ) : కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా, అసలు అనుమతులే లేకుండా అనేక నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఒకవైపు అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుంటుంటే కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వం వల్ల చర్లపల్లి డివిజన్ ద్వారకాపురి కాలనీలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుతున్నాయి. చోట మోటా నాయకుల పేర్లు చెబుతూ అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా అధికారులు మాత్రం అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఇక్కడ అధికారులు, సిబ్బంది తీరును చూస్తే ఔరా అనిపిస్తోంది. ద్వారకాపూరి కాలనీలో అనుమతులను ధిక్కరించి యదేచ్ఛగా నేను నిర్మిస్తాను ఎవరు అడ్డుకుంటారో అడ్డుకోండి.. అనే రీతిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ద్వారకాపూరి కాలనీలో అక్రమ నిర్మాణాలను చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు వంత పాడుతున్నట్లుగా ఉందంటూ స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. దీనిపై సంబంధిత సర్కిల్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ద్వారకపురి కాలనీ అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారికి మాత్రం కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అసలు డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ల దృష్టికి ఈ విషయం వెళ్లిందో లేదో తెలియదు కానీ ఇకనైనా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు బాహాటంగానే దుమ్మెత్తి పోస్తున్నారు.

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 18 Nov 2025 - Page 2, Cell No: 99511 36595








**కుషాయిగూడ, మార్చి 03, (తెలంగాణ దిశ) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) ఉప్పల్ జోనల్ కుషాయిగూడ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ముఖ్యంగా కాప్రా సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా భవనాలు నిర్మించబడుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. నిర్మాణ నిబంధనలు పాటించకుండా కొందరు బిల్డర్లు పనులు కొనసాగి స్తున్నారని నివాసితులు ఆరోపిస్తున్నారు. కుషాయిగూడ డివిజన్‌లోని ద్వారకపూరి కాలనీ ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారింది. కాలనీలో రోడ్ సెట్ బ్యాక్ నిబంధనలు ఉల్లంఘిం చడం, అనుమతుల కంటే ఎక్కువ అంతస్తులు నిర్మించడం, పార్కింగ్ స్థలాలను విస్మరించడం వంటి అంశాలపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం స్పందనపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల వివరాలు వెల్లడించాలన్న డిమాండ్‌కు స్పష్టత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలపై తనిఖీలు జరిగాయా? ఇప్పటివరకు నోటీసులు జారీఅయ్యాయా? అన్న విషయాల్లో అధికారిక సమాచారం అందుబాటులోకి రాలేదని స్థానికులు చెబుతున్నారు. చిన్న బస్తీలలో ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో భద్రతా సమస్యలు తలెత్తేఅవకాశం ఉందని పట్టణాభివృద్ధి నిపుణులు సూచిస్తున్నారు. డ్రైనేజీ, రహదారులు, పార్కింగ్ వంటి మౌలిక వసతులపై ఒత్తిడి పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్వయంగా జోక్యం చేసుకుని సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ కమిషనర్, కుషాయిగూడ డివిజన్ ద్వారకపూరి కాలనీలో అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఉప్పల్ జోన్‌లో పెరుగుతున్న ఈ వివాదంపై పై అధికారుల అధికారిక స్పందన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్





**కుషాయిగూడ,మార్చి 03, (తెలంగాణ దిశ):** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రెస్ క్లబ్ 489/2020 కార్యవర్గం మంగళవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పని మీచేస్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్ర మూర్తి, సలహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, యావపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాలో ఆందోళనలు

## - వెనిజులా కోసం త్యాగాలకు సిద్ధం
## - క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్

హవానా : అమెరికా దుర్మార్గానికి వ్యతిరేకంగా క్యూబ్యాలో ఆందోళనలు రెత్తాయి. అమెరికా రాయబార కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్ కానెల్ పాల్గొని మాట్లాడారు. వెనిజులా మా మిత్ర దేశమని క్యూబన్ల మద్దతు ఉంటుందని తెలిపారు. అమెరికా చేసింది అనాగరికమైన కిడ్నాప్ అని విమర్శించారు. ఇది ఉగ్రవాద చర్యగా పేర్కొన్నారు. అంతేకాదు గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ జియోనిజం చేసిన నేరాలతో పోల్చదగినదని అమెరికాపై విరుచుకుపడ్డారు. వెనిజులాకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వెనిజులా కోసం, క్యూబా కోసం త్యాగాలకు, మా రక్తాన్ని కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డియాజ్ కానెల్ ప్రకటించారు.

అమెరికా అహంకార వ్యాఖ్యలు: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం మీడియాతో మాట్లాడుతూ క్యూబాను బెదిరించారు. క్యూబా అస్సలు బాగా లేదు అని, అది చాలా దారుణంగా విఫలమవుతున్న దేశం అని వ్యాఖ్యానించారు. అయితే, క్యూబాపై సైనిక చర్యను పరిశీలించడం లేదని, క్యూబా తనంతట తానుగా పతనం అవుతుండంటూ అహంకారంగా మాట్లాడారు. అలాగే క్యూబన్ వలసదారుల కుమారుడుగా చెప్పుకు తిరుగుతున్న విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో క్యూబా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




నేను హవానాలో ఉండి, ప్రభుత్వంలో ఉంటే, చాలా ఆందోళన చెందుతానంటూ బెదిరించారు. అయితే ఈ వ్యాఖ్యలను క్యూబన్ ప్రభుత్వం ఖండించింది. త్యాగాలతో నిర్మించిన దేశం అగ్రరాజ్య బెదిరింపులకు లొంగిపోదని తెలిపింది..

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: అమెరికా ఆంక్షలతో క్యూబా ఆర్థికంగా కుదేలవుతుంది. మదురో కిడ్నాప్ ప్రభావం క్యూబాపై పడనుంది. వెనిజులా నుండి రాయితీపై సరఫరా అయ్యే చమురు క్యూబాకు అత్యంత కీలకం. ఈ చమురు దేశంలోని విద్యుత్ వ్యవస్థను నడపడానికి ఎంతోసహాయపడుతుంది. చమురు సరఫరా తగ్గడంతో క్యూబాలో విద్యుత్ కోతలు పెరిగాయి. గత 14 నెలల్లో డజనుకు పైగా దేశవ్యాప్త విద్యుత్ అంతరాయాలు సంభవించాయి. హవానాలో ఇంధన కొరత స్పష్టంగా కనిపిస్తోంది. వెనిజులా క్యూబాకు చాలా సహాయం చేసిందని, ఆర్థిక సమస్యలు పెరుగుతున్నా అమెరికా దాష్టికాలకు వ్యతిరేకంగా క్యూబా నిలిచిందని పలువురు విశ్లేషిస్తున్నారు.

# భగ్గుమన్న బంగారం...



ముంబై: బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి గట్టి షాక్ తగిలింది. ఉన్నట్టుండి రాత్రికి రాత్రే ఇంటర్నేషనల్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ఇతర అంతర్జాతీయ సంకేతాలు బాగానే ఉన్నప్పటికీ.. 2 రోజుల కిందట అమెరికా తీసుకున్న సంచలన చర్యలు రేట్లు మళ్లీ పుంజుకునేందుకు దారి తీశాయి. దీంతో జీవన కాల గరిష్టాల నుంచి కిందటి వారం పసిడి, వెండి రేట్లు భారీగా దిగి రాగా.. ఇప్పుడు మళ్లీ ఒక్కసారిగా ఎగబాకాయి. దీంతో రేట్లు ఇంకా పెరుగుతాయేమోనని ఆందోళన వ్యక్తం అవుతోంది యావత్ ప్రపంచానికి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనెజువేలాపై దాడులు జరిపి.. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను బంధించింది. అక్కడి అధ్యక్ష భవనం నుంచి అమెరికాకు తీసుకొచ్చింది. ఇదే సమయంలో అక్కడ అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేస్తాయని ప్రకటించారు. అయితే అకస్మాత్తుగా వెనెజువెలాపై ట్రంప్ సర్కార్ విరుచుకుపడటంతో యావత్ ప్రపంచమే ఆశ్చర్యపోయింది. దీంతో మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఇటీవల రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఒక కొలిక్కి వస్తుందన్న అంచనాలతో గోల్డ్, సిల్వర్ రేట్లు కాస్త దిగి రాగా.. ఇప్పుడు అమెరికా – వెనెజువెలా సంఘర్షణతో మొదటికొచ్చింది.ఇంటర్నేషనల్ మార్కెట్లో 6 గంటల వ్యవధిలో బంగారం, వెండి రేట్లు రికార్డ్ స్థాయిలో ఎగబాకాయి. ఆదివారం రోజు ఈ ధరల్లో మార్పు ఉండదు. ఇక అర్ధరాత్రి 12 దాటిన తర్వాత రేట్లు అదే స్థాయిలో పెరుగుతూ పోయాయి. కిందటి రోజు అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 4330 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఇప్పుడు అది మళ్లీ 4410 డాలర్ మార్కు దాటి దూసుకెళ్తుంది. అంటే 6 గంటల్లోనే ఏకంగా 80 డాలర్లకు పైగా పెరిగింది. స్పాట్ సిల్వర్ రేటు కూడా.. ఔన్సుకు 72 డాలర్ల స్థాయి నుంచి.. 76 డాలర్ల మార్కును తాకింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ధరల పెంపు ప్రభావం దేశీయంగా.. ఉదయం 10 గంటల తర్వాత కనిపిస్తుంది.ప్రస్తుతం మాత్రం దేశీయంగా బంగారం, వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్స్ గోల్డ్ రేటు తులం రూ.. 1,24,500 వద్ద ఉంది. జనవరి 3న ధర తగ్గగా.. దానికి ముందు 1,2 తేదీల్లో పెరిగింది. ఇక 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో రూ. 1,35,820 వద్ద ఉంది. ఇక వెండి ధర ప్రస్తుతం కిలోకు రూ. 2.57 లక్షల వద్ద ఉంది. దీనికి ముందు జనవరి 3న రూ. 3 వేలు తగ్గగా.. జనవరి 2న రూ. 4 వేలు పెరిగింది.

# సర్పంచుకు సన్మానం



**కొడిమ్యాల,తెలంగాణ దిశ :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డిని మరియు పాలకవర్గ వార్డు సభ్యులను ఇ-అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కొత్తూరి స్వామి మాట్లాడుతూ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి గారికి వార్డు సభ్యులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ కొడిమ్యాల గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీలు వీధి బల్బులు చెత్తా ఎలాంటి సమస్యలు లేకుండా ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడు బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ బీఎస్పీ నాయకులు పెంట మల్లేశం పెంట రామయ్య కొత్తూరి సతీష్ సాయి నగేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# నియామకం



**కొడిమ్యాల,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర బి.సి.ఫెడరేషన్ కులాల సమితి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గా పూడూరు గ్రామానికి చెందిన మొహమ్మద్ షాదుల్లా ను నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోవిటి సదానంద చారి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు అంబటి రవీందర్ రాజు, రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్ అలిపిరెడ్డి చంద్రమౌళి మరియు జిల్లా అధ్యక్షులు చింతల మల్లేశం, ఉపాధ్యక్షులు ఎండి బాబు, ఖాజ మొయినుద్దీన్ లు షాదుల్లాకుషాదుల్లా కు నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానించి బీసీ కులాలను చైతన్యం చేస్తూ, రాజకీయంగా,సామాజికంగా ఆర్థికంగా,ఎదగడానికి కృషి చేయాలన్నారు..

# సీఎంవో లో షాడో లేడీ...?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సరిగ్గా కొద్ది రోజుల క్రితం ఇండస్ట్రీల భూములకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పేరుతో ఒక పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వం దీని గురించి ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే..ఆ వ్యవహారం మొత్తం గులాబీ పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఏకంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు.. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో ఉన్న పారిశ్రామిక వాడల్లోకి వెళ్లారు. అధికార కాంగ్రెస్ పార్టీ మీద ఎంత విషం చిమ్మాలో.. అంత చిమ్మేశారు.. దీంతో స్వయంగా ఐటీ శాఖ మంత్రి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆ పాలసీ గురించి తాము మాట్లాడలేదని.. చర్చల దశలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.హిల్ట్ పాలసీకి సంబంధించిన వ్యవహారం గులాబీ పార్టీకి చేరడానికి ప్రధానంగా ఇద్దరు అధికారులు కారణమని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. ఆ తర్వాత వారిపై వేటు వేసింది. ఈ వ్యవహారంతో సెక్రటేరియట్ లో ఏం జరుగుతోంది.. సీఎం ఓలో ఏం జరుగుతోంది అనే చర్చ మొదలైంది. ప్రభుత్వ విధానాలు రహస్యంగా ఉండాల్సిన చోట ఇలా బహిర్గతం కావడం పట్ల చాలామంది ముక్కున వేలేసుకున్నారు. ఆ ఇద్దరు అధికారుల వ్యవహార శైలి తర్వాత సీఎంఓ లో తీసుకునే నిర్ణయాలు బయటికి వెళ్ళకుండా ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇప్పుడు తెలంగాణ సీఎంఓ గురించి ఓ సంచలన కథనం ప్రసారమైంది. దీనిని రాజ్ న్యూస్ అనే ఛానల్ ప్రసారం చేసింది. తెలంగాణ సీఎం ఓలో మాధవి అనే ఒక మేడం ఉన్నారట. ఆమె ఏం చెబితే సీఎం ఓలో అది జరుగుతుందట. అంతేకాదు తిరుపతిలో ఆమెకు విఐపి ప్రోటోకాల్ కూడా ఇప్పించా రట. తెలంగాణ సీఎంఓ మొత్తాన్ని ఆమె శాసిస్తున్నారట. అనుకూ లమైన అధికారులకు పోస్టింగులు కూడా ఆమె ఇప్పిస్తున్నారట. దీనికోసం భారీగానే వసూలు చేస్తున్నారట. పైగా ఆమెకు ప్రభుత్వంలో కీలకమైన నాయకుడి అండదండలు ఉన్నాయట.. అందువల్లే ఆమె ఏం చేసినా సరే సీఎం ఓలో చెల్లుబాటు అవుతోం దట. వాస్తవానికి ఇలాంటి విషయాలను గులాబీ పార్టీ అనుకూల మీడియా లేదా ఆ పార్టీ మౌత్ పీస్ టెలికాస్ట్ చేయాలి. కానీ ఇంత నిగూఢమైన సమాచారాన్ని గులాబీ పార్టీ అనుకూల మీడియా సంపాదించలేకపోయింది. దాని కంటే ముందుగానే రాజ్ న్యూస్ లో ఈ వార్త ప్రసారమైంది. ఇది నిజమా? అని గ్రోక్ ను అడిగితే నిరాధారం అని చెప్పింది. అయితే ఇదే రాజు న్యూస్ పేరుతో తెలంగాణ భవన్లో గులాబీ పార్టీ అనుకూల ఛానల్ ప్రసారాలు చేసేది. ఆ తర్వాత కొంతకాలానికి టీ న్యూస్ ఏర్పాటయింది. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీకి రాజ్ న్యూస్ ప్రసారం చేసే కథనాలు సోషల్ మీడియాలో పోస్టింగులు అయ్యాయి. ఈ ప్రకారం చూసుకుంటే టీ న్యూస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా ప్రయత్నించడం లేదని అర్థమవుతోంది. మేడమ్‌సార్ మేడమ్‌అంతే!..తెలంగాణ సీఎంవోలోమేడమ్ మాధవి గారి హవా.. సీఎంవోలో ఆమె చెప్పిన పని జరగపోతే అంతే సంగతు లు.. తిరుపతిలో ఆమెకు వీఐపీ ప్రోటోకాల్ ఇప్పించింది ఎవరు?.. తెలంగాణ సీఎంవో ను శాసిస్తున్న ఆ లేడీ షాడో సీఎం ఎవరు?

# తరిగిపోతున్న రైతు సహకార సంఘాలు




ఉమ్మడి రాష్ట్రంలో 12 వేల సహకార సంఘాలు, 27 జిల్లా బ్యాంకులు ఉండేవి. 1973లో వయబిలిటీ ప్రోగ్రాం ద్వారా నష్టాల్లో ఉన్న 6000 సంఘాలను రద్దు చేశారు. ఇక 1984లో ఎన్.టి.రామారావు తీసుకొచ్చిన సింగిల్ విండో సిస్టమ్ వల్ల 6000 నుంచి 4610 సంఘాలకు కుదించారు. జిల్లాల సెంట్రల్ బ్యాంకులను 23కు విలీనం చేశారు. అంటేసంఘాలు తరిగిపోయాయి.ఇంకాతరిగిపోతున్నాయి. బ్యాంకులు మాత్రం అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇది ఎందుకు జరిగింది?నాబార్డు అధికారులు ప్రత్యేకంగా కమిటీల ద్వారా ఇచ్చిన సిఫారసులను చూస్తే, అసలు విషయాన్ని దాచిపెట్టి సంఘాలు నష్టాల్లో ఉన్నాయి కనుక రద్దు కాబడుతున్నాయని నమ్మబలుకుతున్నారు. ఇందుకు కారణం కమిటీలలో మెజారిటీ భాగం బ్యాంకు అధికారులే ఉండటం గమనించదగ్గ విషయం. అసలు నష్టాలకు కారణం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ దాన్ని తొక్కిపెట్టి మిగిలిన రాజకీయ కారణాలను తెర మీదకి తీసుకొచ్చారు. మొదటి నుంచి మనం చెబుతున్నది, కనిపిస్తున్నది ఒకటే. అది అకౌంటింగ్ సిస్టమ్. ఇది సరిగా లేనందువల్ల వచ్చిన వడ్డీ అంతా బ్యాంకు వారు తమ అప్పుల ఖాతాకు జమ చేసుకోవడం వలన సంఘాలు ఇన్‌బ్యాలెన్స్‌కి చేరుకుని నష్టాలపాలవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించే ప్రయత్నమే చేయడం లేదు. కాగా సంఘాల్లో సిబ్బంది అధికంగా ఉన్నారని, జీతాలు ఎక్కువ తీసుకుంటున్నారని, ఇవి నాబార్డు నిబంధనలకు లోబడి లేవని కుంటి సాకులు చెబుతూ సహకార ఉద్యమానికి తూట్లు పొడుస్తున్నారు. వైద్యనాథన్ సిఫారసులకు ముందే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 4,610 సంఘాలను 2795 సంఘాలుగా కుదించారు. దరిమిలా వైద్యనాథన్ ప్యాకేజ్ ద్వారా 1850 కోట్ల రూపాయల నిధులు సహకార సంఘాలు ఇవ్వడం జరిగింది.

ఈ మొత్తం అంతా సహకార సంఘాల బాకీలను డిసిసిబిలు జమ చేసుకొని మిగిలిన మొత్తాన్ని ఫ్లెక్సీ డిపాజిట్లుగా బ్యాంకుల్లో మదుపు చేసుకున్నారు. ఆ మొత్తం నుంచి సంఘాలు వ్యాపారం చేసుకోవడానికి ఇమ్మని అడిగితే×మీరు బిజినెస్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లు ఇవ్వండి, మీకు మంజూరు చేస్తాం అని డిసిసిబి నుండి ఆప్కాబు వరకు ఒకే పాట పాడేవారు. కానీ స్టేట్ లెవెల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (ఎస్.ఎల్.ఐ.సి) వారు మాత్రం ఒక తీర్మానం చేసుకుని ఆ తీర్మానం ద్వారా ఫ్లెక్సీ డిపాజిట్‌లో ఉన్న సొమ్మును బ్యాంకులకు దఫదఫాలుగా మొత్తం జమ చేసుకున్నారు. ఆ మొత్తం సొమ్మును వారి సిబ్బంది జీతాలకే వాడుకున్నారు. గట్టిగా అడిగిన అధ్యక్షులు లేకపోవడం వలన మొత్తం ఫ్లెక్సీ డిపాజిట్లు బ్యాంకుల పరం అయిపోయాయి. రీఫైనాన్సు సదుపాయం లేకుండా పోయిన పరిస్థితి నుండి×వైద్యనాథన్ ప్యాకేజీ 1850 కోట్ల రూపాయల వల్ల 11 సెంట్రల్ బ్యాంకులు మామూలు స్థితికి వచ్చాయి. దరిమలా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీకి 13 జిల్లా బ్యాంకులు 2051 సహకార సంఘాలు ఉన్నాయి. నేటి తాజా పరిస్థితి చూస్తే 2051 సహకార సంఘాలకు కేవలం వందల సంఖ్యలో మాత్రమే సంఘాలు నిలదొక్కుకున్నాయి. మిగిలినవి నష్టాలబాటలో ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం వేతనాలు ఇవ్వడానికి బ్యాంకులు అడ్డంకి చెబుతున్నాయి. జీవో జారీ చేసి 6 సంవత్సరాలు గడిచినప్పటికి బ్యాంకులు డి.ఎల్.ఎస్.ఎఫ్ ను ఈనాటికీ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలుపరచడానికి ముందుకు రావడం లేదు. ఉద్యోగులు జీవో అమలు కోసం సంవత్సరాల తరబడి ఆందోళన చేస్తూనే ఉన్నారు. 1964 చట్టం ప్రకారం సహకార రంగంలోని మూడంచెలు సెక్షన్116కు లోబడి సిబ్బంది నియామకాలు, వేతనాలు వగైరా సర్వీసు నిబంధనలు వుంటాయి. బ్యాంకులకు లేని ఆంక్షలను సంఘాలకు పెట్టి నష్టాల ఊబిలోకి ఎందుకు నెడుతున్నారు? ఇప్పటికి 13 జిల్లా బ్యాంకుల్లో మూడు జిల్లా బ్యాంకులు మాత్రమే పరవాలేదనేలా ఉన్నాయి. మిగిలిన 10 జిల్లాల బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ లైసెన్స్ రద్దుకు సిద్ధంగా ఉన్నాయి.

అయినప్పటికీ, వాటికి ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది. ఇది సరైన విధానం కాదు. బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలను కూడా పరిగణించాలి. సహకార సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. అలాగే ఆ సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన జీవోలు అమలుపరిచి 2019, 2024 వేతన సవరణ పూర్తిచేసి, మెరుగైన గ్రాట్యుటీ విధానాన్ని అమలు చేయాలి. సహకార సంఘాలు ప్రభుత్వ పథకాలను రైతులకు నేరుగా చేరవేసే, సేవలందించే సాధనాలు. కనుక సంఘానికి ప్రభుత్వం మెరుగైన ఆర్థిక వసతులు కల్పిస్తే రైతులకు సేవ చేసినట్లు అవుతుంది. ప్రభుత్వం ఈ సున్నితమైన విషయాన్ని గుర్తించి ఆ దిశగా సహకార ఉద్యమాన్ని, వ్యవస్థను కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# వేసవి వ్యాధులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశు భ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉ పయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ల టం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉ త్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది.ప్రధానంగా కలుషిత మైనఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది.సకాలంలో చికిత్స చేయకపోతే ఈవ్యాధికాలేయం పనితీరు ను ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి: తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి. నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి. కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి. లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు. పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి. ఆల్కాహాల్, కెఫైన్ తీసుకోవద్దు. కూల్‌డ్రింక్స్ తాగొద్దు.



# యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి..

## రెండు పూటలా ఇలా చేస్తే ఎంతో మేలు జరుగుతుంది..

యాలకులనిమనం ఎంతో పూర్వకాలంనుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనల్నిఆరోగ్యంగాఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉ న్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..:** రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉ బ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్ధకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.

**గాఢ నిద్రకు..:** యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుం టారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శు భ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉ ంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

**క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..:** యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగు తుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణ లో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుం ది. ఇలా యాలకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం తింటే ఎక్కువ ఫలితం ఉంటుంది.

# భయం నుంచే కోపం!

కోపం, క్రోధం, ఆగ్రహం.. భయం–అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం.. దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం%ా%పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో.. ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి.. కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే.. ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది.. సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా.. 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం..వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే%ా% భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.

నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి



పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

# మామిడి బొప్పాయి సలాడ్



కావలసిన పదార్థాలు సన్నగా తరిగిన మామిడి పండు, బొప్పాయి పండు ముక్కలు : ఒక కప్పు చొప్పున, పచ్చిమిర్చి : రెండు, కొత్తిమీర తురుము: ఒక టీస్పూన్, వేయించిన పల్లీలు : పావు కప్పు, ఉప్పు : తగినంత, ఆలివ్ ఆయిల్ : రెండు టీస్పూన్లు, మిరియాల పొడి : పావు టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు : నాలుగు, తెల్ల నువ్వులు : రెండు టీస్పూన్లు. తయారీ విధానం ఒక గిన్నెలో మామిడి, బొప్పాయి ముక్క ల్ని వేసి, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, వేయించిన పల్లీలు, తగినంత ఉప్పు, ఆలివ్ ఆయిల్, మిరియాల పొడి, తురిమిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి.

# రోజూ గుప్పెడు నట్స్‌ను తింటే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

## ఇవి తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!

బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్. ఇలా మనకు తినేందుకు అనేక రకాల నట్స్ అందుబాటులో ఉన్నాయి. కానీ ధర ఎక్కువ ఉ ంటుందని, లేదా మరేదైనా ఇతర కారణాల వల్ల ఈ గింజలను చాలా మంది తినడం లేదు. కానీ వాస్తవానికి ఈ గింజలను తింటే మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. వీటిన్నింటినీ కలిపి రోజుకు గుప్పెడు మోతాదులో రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా ఈ గింజలను తినడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. నట్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు వంటి గింజల్లో ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

గుండె ఆరోగ్యానికి..: చేపలను తినడం వల్ల లభించే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ గింజల్లోనూ ఉంటాయి. అందువల్ల చేపలను తినలేని వారికి ఈ గింజలు మంచి ఆహారం అని చెప్పవచ్చు. ఈ గింజల్లో కొలెస్ట్రాల్ ఉండదు. కానీ వీటిల్లో కొలెస్ట్రాల్ ఉంటుందని, అది గుండెకు హాని చేస్తుందని అనుకుంటారు. అందులో ఎంత మాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ నట్స్‌ను మోతాదులో తింటేనే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దేన్నీ అతిగా తినరాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గుతుంది. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

జీర్ణ సమస్యలకు..: నట్స్‌లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా ఉ ంటుంది. నట్స్‌లో ఉండే పీచు బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నట్స్‌ను తినడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఫైబర్ గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది.

విటమిన్ ఇ అధికం..: నట్స్‌లో విటమిన్ ఇ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా చూస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాదు. పక్షవాతం వంటి జబ్బులు రాకుండా నివారిస్తుంది. నట్స్‌లో వృక్ష సంబంధ స్టెరాల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గేందుకు దోహదం చేస్తాయి. గింజల్లో ఉండే ఎల్–ఆర్గినైన్ అనే సమ్మేళనం రక్త నాళాలను సాగేలా చేస్తుంది. దీంతో రక్త నాళాలు గట్టి పడకుండా ఉంటాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ విధంగా పలు



నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే అన్ని నట్స్‌ను తినకపోతే ఏదైనా ఒక రకానికి చెందిన నట్స్‌ను అయినా రోజూ గుప్పెడు మోతాదులో తినే ప్రయత్నం చేయాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## షార్క్ దాడిలో 12 ఏళ్ల బాలుడు మృతి




షార్క్ చేప దాడిలో 12 ఏళ్ల బాలుడు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషాద ఘటన ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగింది. దేశంలో తూర్పు తీరంలో వరుసగా షార్క్ దాడులు జరుగుతున్న క్రమంలో.. తాజాగా జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గత ఆదివారం నికో అంటిక్ (12) తన ఫ్రెండ్స్ తో కలిసి సిడ్నీకి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాక్లూస్ ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ రాళ్ల పై నుంచి నీటిలోకి దూకగా.. షార్క్ దాడి చేసింది. వెంటనే నికో ఫ్రెండ్స్ అతన్ని నీటిలో నుంచి బయటకు లాగి.. వెంటనే ఆస్పత్రికి తరలించారు. నికో రెండు కాళ్లకు తీవ్రంగా గాయలవ్వగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ సందర్భంగా నికో కుటుంబ సభ్యులు విడుదల చేసిన ప్రకటనలో.. "మా కుమారుడు నికో ఇక లేడని చెప్పాల్సి రావడం మా హృదయాలను విరిచేసింది. అతడు ఎంతో ఆనందంగా, స్నేహపూర్వకంగా, స్పోర్ట్స్ అంటే ఇష్టంగా ఉండేవాడు. అతన్ని ఎప్పటికీ గుర్తు మరచిపోలేం" అని తెలిపారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా సముద్ర జలాలు మసకబారడంతో షార్క్‌లు తీరానికి చేరువవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత రెండు రోజుల్లో నాలుగు షార్క్ దాడులు జరగడంతో సిడ్నీ సహా పలు తీరప్రాంతాల్లో డజన్ల కొద్దీ బీచ్‌లను అధికారులు మూసివేశారు. గత సెప్టెంబర్‌లో కూడా సిడ్నీలోని లాంగ్ రీఫ్ బీచ్ వద్ద ఒక సర్ఫర్ భారీ షార్క్ దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. పలు సంస్థల గణాంకాల ప్రకారం.. ఆస్ట్రేలియాలో సగటున ఏడాదికి సుమారు 20 షార్క్ దాడులు జరుగుతుంటాయి. అయితే వీటిలో మృతికి దారితీసేవి మూడు కంటే తక్కువే. ఈ సంఖ్యలు బీచ్‌లలో మునిగిపోవడం వల్ల జరిగే మరణాల కంటే చాలా తక్కువని నిపుణులు చెబుతున్నారు.

# ఇక పెద్దన్న పాత్ర ముగింపేనా



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో విసిగిపోయిన ఐరోపా సమాఖ్య దేశాలు, అమెరికా నాయకత్వంలోని ప్రపంచ వ్యవస్థకు ముగింపు పలికి ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి. బలవంతుల చట్టానికి లొంగిపోకూడదని, బెదిరింపులకు బదులు గౌరవాన్ని కోరుకుంటున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూరప్ స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయం పెరిగిందని ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ తెలిపారు. గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి నాటో కూటమికి చేటుగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిపై విసిగిపోయిన మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. అమెరికా నాయకత్వంలో నడిచే వ్యవస్థకు ముగింపు పలికినట్టు ప్రకటించాయి. యూరోపియన్ నాయకులు ఈ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. రెండోసారి ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేశారని, ఇకపై ప్రపంచం ఆయనకు భయపడి నడుచుకునే రోజులు పోయాయని వారు భావిస్తున్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. 'బలవంతుల చట్టానికి' ఐరోపా సమాఖ్య లొంగిపోకూడదని అన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన 'యాంటీ-కోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్' (వ్యాపారపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనే సాధనం)ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. 'మేము ఎక్కువ వృద్ధిని, ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం.. అంతేకాదు, బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని కోరుకుంటాం. మేము క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటాం' అని ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక ఫోరమ్ వార్షిక సమావేశంలో మెక్రాన్ అన్నారు. గాజా శాంతి బోర్డులో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించడంతో వారిపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారుఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ మార్పుల వేగం, పరిమాణం యూరప్‌లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని ఆమె అన్నారు. 'నూతన స్వతంత్ర యూరప్‌ను నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇది సమయం' అని ఆమె తన ప్రసంగంలో తెలిపారు.బెల్జియం ప్రధాన మంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక కూడలిలో ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొన అతి దారుణమైన పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలని అన్నారు. 'సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి' అని ట్రంప్ సుంకాల బెదిరింపుల గురించి డి వెవర్ వ్యాఖ్యానించారు. 'మీరు ఇప్పుడు వెనక్కి తగ్గితే, మీరు మీ గౌరవాన్ని కోల్పోతారు... కాబట్టి మనం ఏకం కావాలి, మీరు లక్ష్మణ రేఖలను దాటుతున్నారని ట్రంప్‌కి చెప్పాలి.. మనం కలిసి నిలబడతామా లేదా విడిపోతామా' అని ఆయన ఒక ప్యానెల్ చర్చలో అన్నారు.అమెరికా నేతృత్వంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ 'ఒక విచ్ఛిన్నాన్ని' ఎదుర్కొంటుందని కెనడా ప్రధాని మార్క్ కార్నీ మరింత సూటిగా వ్యాఖ్యానించారు. 'నేను స్పష్టంగా చెబుతున్నాను: మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నాం... అంతర్జాతీయ నియమాల-ఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మాకు తెలుసు. బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహాయించుకుంటారు. వాణిజ్య నియమాలు అమలులో అసమానంగా వ్యవహరిస్తారు... అంతర్జాతీయ చట్టం నిందితుడి లేదా బాధితుడి గుర్తింపును బట్టి వేర్వేరు కఠినత్వంతో వర్తింపజేస్తారు' అని ఆయన అన్నారు.కెనడా ప్రధానిగా కార్నీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ వ్యవహారశైలిపై పదేపదే హెచ్చరించారు. ట్రంప్ తన దావోస్ పర్యటనలో గ్రీన్‌లాండ్‌పై చర్చించడానికి నాటో సెక్రటరీ-జనరల్ మార్క్ రూట్టే, ఇతర పార్టీలతో సమావేశం కావాలని యోచిస్తున్నట్లు తెలిపారు. కానీ, మంది సంబంధిత పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాకపోవచ్చు. ట్రంప్‌ను కలవడం ఇష్టం లేక డెన్మార్క్ ప్రధాని దావోస్‌కు హాజరు కాలేదు. మెక్రాన్ కూడా అమెరికా అధినేతను కలవకుండానే స్విట్జర్లాండ్ నుంచి బయలుదేరారు. జర్మనీ, యూకే నేతలు కూడా కలిసే అవకాశం లేదు.గ్రీన్‌లాండ్ స్వాధీనం కోసం.. తాను సైన్యాన్ని ఉపయోగించి బలవంతం చేయబోనని.. ట్రంప్ తేల్చి చెప్పారు. కానీ గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌లాండ్ విక్రయానికి నిరాకరిస్తున్న డెన్మార్క్, ఐరోపా దేశాలపై ఆర్థిక ఆంక్షల హెచ్చరికలు జారీ చేశారు. గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికాలో భాగమని.. ప్రపంచ రక్షణ కోసం అది అమెరికాకు అవసరమని వాదించారు. ఈ పరిణామం అమెరికా-ఐరోపా దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది.

# రాజ్యాంగ విజయాలు - వ్యవస్థ వైఫల్యాలు



భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం అనే ఆదర్శాలను దేశం మరోసారి గుర్తు చేసుకునే రోజు. కానీ దేశంలో ఏళ్ల తరబడి జైల్లో మగ్గి, చివరికి 'నిర్దోషి' అని తేలిన పౌరుడి కన్నీరు ఎవరు తుడుస్తున్నారు? 75 ఏళ్ల గణతంత్రంలో మన న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని కాపాడుతోంది గానీ, సాధారణ పౌరుడికి న్యాయం అందించడంలో ఎందుకు విఫలమవుతోంది? ఇదే నేడు మన ముందున్న కఠినమైన ప్రశ్న. రాజ్యాంగ రక్షకురాలిగా మన న్యాయవ్యవస్థ అనేక చారిత్రక తీర్పులిచ్చింది. మౌలిక హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా పేదలకు స్వరం×ఇవి గణతంత్ర విజయాలు. కానీ అదే సమయంలో, సమయానికి న్యాయం అనే మూలసూత్రం దగ్గర వ్యవస్థ పూర్తిగా కూలిపోతోంది. "న్యాయం" ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. కానీ, అట్టడుగున ఉన్న సామాన్యుడికి అది అందడానికి దశాబ్దాల కాలం పడుతోంది. ఆలస్యమైన న్యాయం.. అన్యాయంతో సమానం' అన్న నానుడి ప్రొఫెసర్ సాయిబాబా, సత్యంబాబు వంటి వారి జీవితాల్లో అక్షర సత్యమైంది. నేటికీ వారి ఉదంతాలు మన న్యాయ వ్యవస్థలోని డొల్లతనాన్ని ప్రశ్నిస్తున్నాయి. వారు నిర్దోషులుగా విడుదలయ్యారు కానీ, వారు కోల్పోయిన కాలాన్ని, ఆరోగ్యాన్ని, కీర్తిని ఏ కోర్టు తిరిగి ఇవ్వగలదు?

ఉపా (చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం) వంటి చట్టాలు దేశ భద్రత కోసం ఉద్దేశించినవి, కానీ అవి రాజకీయ ప్రయోజనాల కోసం మారడం ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా ఉదంతం దీనికి పరాకాష్ట. 90శాతం వైకల్యంతో చక్రాల కుర్చీకే పరిమితమై, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న ఒక మేధావిని పదేళ్లకు పైగా జైలులో ఉంచడం కేవలం న్యాయపరమైన తప్పు కాదు. అది మానవత్వంపై దాడి. సుప్రీంకోర్టు తీర్పుతో చివరకు విడుదల అయ్యారు. జైలులో ఆరోగ్యం క్షీణించి, విడుదలైన కొద్ది కాలానికే ఆయన మరణించడం మన విచారణ వ్యవస్థ చేసిన "నిశ్శబ్ద హత్య" కాదా? ఆ పదేళ్ల జైలు జీవితం ఎవరు తిరిగి ఇస్తారు? జైలులో క్షీణించిన ఆరోగ్యం, కోల్పోయిన బోధనా జీవితం..ఇది ''ప్రొసీజరల్ లాప్స్'' అంటూ ముగిసిపోవాల్సిన వ్యవహారమేనా !

నేడు న్యాయస్థానాల్లో సుమారు 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుత వేగంతో వీటిని పరిష్కరించాలంటే 300 ఏళ్లు పడుతుందని అంచనా. ఇన్నేళ్ల పాలన తర్వాత కూడా 30 ఏళ్లకు పైగా నానుతున్న కేసులు 68 వేలకు పైగా ఉండటం మన వ్యవస్థకు సిగ్గుచేటు. గణాంకాల ప్రకారం, జైళ్లలో మగ్గుతున్న వారిలో 77 శాతం మంది విచారణ ఖైదీలే.

కళ్లముందే బాబ్రీ విధ్వంసం- కానీ కనిపించని నేరగాళ్లు!: 1992 డిసెంబర్ 6న దేశం మొత్తం ప్రత్యక్షంగా చూస్తుండగా జరిగిన బాబ్రీ మసీదు విధ్వంసం కేసులో 2019లో సుప్రీంకోర్టు "చట్టబద్ధ పాలనను ఉల్లంఘించిన దారుణమైన చర్య" అని అభివర్ణించింది. 2020లో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పులో, ఈ కూల్చివేత ముందస్తు ప్రణాళికతో జరిగింది కాదని,


అది అప్పటికప్పుడు జరిగిన 'ఆవేశపూరిత చర్య' అని పేర్కొంటూ ఎల్.కె. అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి అగ్రనేతలతో సహా 32 మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేసింది. వేల పేజీల విచారణ, వందలాది సాక్ష్యాలు, మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వచ్చిన ఫలితం. 'నేరం జరిగింది కానీ నేరగాళ్లు లేరు". ఈ ఉదంతం భారత న్యాయ వ్యవస్థలోని ఒక చేదు నిజాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

గణతంత్ర సంకల్పం: 75 ఏళ్ల గణతంత్ర వేడుకల వేళ మనం కేవలం జెండా వందనానికే పరిమితం కాకూడదు. రాజ్యాంగం అంటే కేవలం చట్టాల పుస్తకం కాదు, అది కోట్లాది మంది పౌరుల ఆత్మగౌరవానికి ప్రతిరూపం. కానీ నేడు న్యాయం అనేది ఒక "సాలెగూడు"లా మారిం ది. అందులో చిన్న కీటకాలు చిక్కుకుని ప్రాణాలు వదులుతుంటే, బలవంతులు మాత్రం ఆ గూడును ఛిన్నభిన్నం చేస్తూ స్వేచ్ఛగా వెళ్లిపోతున్నారు. బాధితుడికి ఆత్మగౌరవంతో కూడిన పునరావాసాన్ని, కోట్లాది రూపాయల పరిహారాన్ని చట్టబద్ధంగా కల్పించాలి. అంతే కాకుండా, ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆధారాలు సష్టించి నిర్దోషుల జీవితాలను బలితీసుకునే అధికారులకు, బాధితులు అనుభవించిన జైలు శిక్షనే తిరుగు శిక్షగా విధించినప్పుడే వ్యవస్థలో జవాబుదారీతనం వస్తుంది. ఇ-కోర్టుల ద్వారా విచారణ కాలాన్ని తగ్గించి, ప్రభుత్వం అనవసరపు అప్పీళ్లకు వెళ్లే ధోరణిని మానుకోవాలి.

జైలు గోడలు నిర్దోషి యవ్వనాన్ని మింగేస్తుంటే అది అసలైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు. తీర్పు ఆలస్యమైతే అది న్యాయాన్ని హత్య చేయడమే అవుతుంది. చట్టాల పేర్లు మారితే సరిపోదు, అధికారి మనస్తత్వం మారి.. సమాజంలో కడపటి వ్యక్తికి కూడా గౌరవప్రదమైన న్యాయం అందిన రోజే మన గణతంత్రానికి అసలైన సార్థకత లభిస్తుంది.

# అసోంలో ఏనుగు పిల్లకు పుట్టినరోజు వేడుక

**ప్రియాన్షి అనే ఏనుగు కోసం బిపిన్ కశ్యప్ ప్రత్యేక ఏర్పాటు**
**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన బర్త్‌డే వీడియో**
**కేక్, పండ్లతో ఘనంగా బర్త్‌డే సంబరాలు**
**జంతుప్రేమికుడిపై నెటిజన్ల ప్రశంసల వర్షం**



అసోం: జంతువులపై ప్రేమను చాటుకోవడంలో ఒక్కొక్కరిది ఒక్కో శైలి. కొందరు వాటికి ఆహారం పెడితే, మరికొందరు వాటిని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు. అసోంకు చెందిన బిపిన్ కశ్యప్ అనే జంతు ప్రేమికుడు ఒక అడుగు ముందుకేసి, తాను పెంచుకుంటున్న ఏనుగు పిల్ల పుట్టినరోజును ఘనంగా జరిపాడు. ప్రియాన్షి అలియాస్ మోమో అని పిలుచుకునే ఈ ఏనుగు పిల్ల బర్త్‌డే వేడుకకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బిపిన్ కశ్యప్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోను పంచుకున్నారు. ఈ వీడియోలో ఆయన ఎంతో ఆనందంగా ప్రియాన్షి కోసం పుట్టినరోజు పాట పాడుతూ కనిపించారు. ఆ మూగజీవిపై ఆయన చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత నెటిజన్ల హృదయాలను కదిలించింది. ప్రియాన్షి కోసం ప్రత్యేకంగా పండ్లు, ధాన్యాలతో అలంకరించిన నీలి రంగు కేక్‌ను కూడా ఈ వీడియోలో చూడవచ్చు. పుట్టినరోజు మెనూలో భాగంగా అరటిపండ్లు, యాపిల్స్, ద్రాక్ష, కూరగాయలువంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని సిద్ధం చేశారు. బిపిన్, ప్రియాన్షి మధ్య ఉన్న బలమైన అనుబంధానికి ఈ వేడుక అద్దం పడుతోంది. ఈ వీడియోపై సోషల్ మీడియా యూజర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఏనుగు పిల్ల క్యూట్‌నెస్‌కు చాలామంది ఫిదా అవుతున్నారు. ఒక యూజర్ స్పందిస్తూ, ꞉꞉జంతువులను ప్రేమించే, వాటి పట్ల సానుభూతి చూపించే వారంటే నాకు చాలా ఇష్టం. మోమోకు పుట్టినరోజు శుభాకాంక్షలు꞉꞉ అని కామెంట్ చేశాడు. ꞉꞉ఇన్‌స్టాగ్రామ్‌లోనే అత్యంత అందమైన దృశ్యం ఇది꞉꞉ అని మరో యూజర్ పేర్కొన్నాడు. ꞉꞉ఈ జీవాలను ప్రేమిస్తున్నందుకు లవ్ యూ బ్రదర్. దేవుడు నిన్ను చల్లగా చూడాలి꞉꞉ అని ఇంకొకరు రాశారు. పిల్ల ప్రియాన్షికి నా ప్రేమంతా.. తల్లి, పిల్ల ఇద్దరూ నిండు నూరేళ్లు జీవించాలి꞉꞉ అని మరో నెటిజన్ ఆకాంక్షించాడు.

# నాగిళ్ల గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

మాడ్గుల : మాడ్గుల మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సురమల్ల చెన్నయ్య, నాయకుడు బరిగల రాములు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగిళ్ల గ్రామంతో పాటు సమీప గ్రామాలైన ఫిరోజ్‌నగర్, కాట్రాం తండా, కొర్ర తాండ, దొడ్లపాడు గ్రామాలకు చెందిన ప్రజలు బ్యాంకు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నాగిళ్ల గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి, బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పులికంటి మహేష్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ వైపే అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ,తెలంగాణ దిశ ::** దావోస్ ల ప్రపంచ పెట్టుబడుల సదస్సు జరుగుతోం ది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. పరిశ్రమలతో పాటు సంస్థల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. అయితే ఈసారి ఇండియాలోని పలు రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులతో పాటు కీలక మంత్రులు వెళ్లారు. దాదాపు పదికి పైగా పెవిలియన్లు ఏర్పాటు చేశారు. అయితే ఇవన్నీ ఒకే చోట ఉండడం విశేషం. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల మధ్య పెట్టుబడుల కోసం ఆసక్తికర పోటీ నడుస్తోంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య పోటీ ఆరోగ్యకరంగా ఉంది. అయితే భారీ ఆఫర్ వచ్చింది. విశాఖలో లక్ష కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ఆర్ఎంజెడ్ సంస్థ ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతుంది. అయితే పొరుగున ఉన్న తమిళనాడు వాసులు ఈ అవకాశం చేజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధించి ఓ ట్వీట్ వైరల్ అవుతోంది.ఆంధ్రప్రదేశ్ కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. విశాఖలో ఆర్ఎంజెడ్ సంస్థ.. కాపులుప్పాడలో ఫేజ్ 1 ఐటీ పార్కులో జిసిసి పార్కు ఏర్పాటు చేయనుంది. ఆ సంస్థ ఎండి మనోజ్ మెండాతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. రాబోయే పదేళ్లలో దాదాపు పది మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే దక్షిణాది రాష్ట్రాలకు కాదని.. ఏపీకి పెట్టుబడులు రావడం పై.. చెన్నై అప్డేట్స్ పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్ నుంచి ఆసక్తికర ట్వీట్ చేశారు.' బెంగళూరు, హైదరాబాద్ లు చెన్నై ను వెనక్కి నెట్టినట్టేనా? కోయంబత్తూర్ ను విశాఖపట్నం వెనక్కి నెట్టేసింది. దీనికి కారణం ఆఫీసుల కోసం అవసరమైన స్థలం దొరకక పోవడమే. విశాఖపట్నం ఆర్ఎం జెడ్, సత్వా, రహేజా వంటి పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలను ఆకర్షించగలిగింది. కానీ మన తమిళనాడు ప్రభుత్వం చెన్నైలో కూడా ఈ కంపెనీలను తీసుకు రాలేకపోయింది. మరో మంచి అవకాశం చేజారి పోతోంది' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ట్వీట్ ఉంది. విశాఖకు ఆర్ఎం జెడ్ తరలి వెళ్లడం కోయంబత్తూర్ కు కోలుకోలేని దెబ్బ అని పరోక్షంగా ప్రస్తావించారు.మంత్రి నారా లోకేష్ ఆర్ఎంజెడ్ చైర్మన్ మనోజ్ మెండాతో చర్చలు జరిపారు. ఈ చర్చలు సక్సెస్ కావడంతో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.

విశాఖలోని కాపులుప్పాడ ఫేస్ వన్ ఐటీ పార్కులో జిసిసి పార్క్ ఏర్పాటు చేయను ంది. 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నారు. దశలవారీగా ఈ ప్రాజెక్టును కూడా చేపట్టను న్నారు. ఇందుకోసం 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు.రాయలసీమలో లాజిస్టిక్ పార్క్.. రాయలసీమలో సైతం ఆర్ఎంజెడ్ గ్రూపు లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదిం చింది. టేకులోడు వద్ద సుమారు 1000 ఎకరాల్లో ఈ లాజిస్టిక్ పార్కు అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను ప్రారంభిస్తే.. అందుబాటులోకి వస్తే లక్ష ఉద్యోగాలకు సంబంధించి మార్గం సుగ మం కానుంది. మరోవైపు ఆర్ఎంజెడ్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన తరుణంలో.. మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. కోయంబత్తూర్ లో ఆర్ఎం జెడ్ పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నా.. ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయలేకపోయిందనేది వీరి వాదన. కర్ణాటక నుంచి ఇటువంటి అభ్యంతరాలు వచ్చాయి. చాలామంది ఐటి నిపుణులు, కంపెనీల నిర్వహకులు ఇదే మాదిరిగా ట్వీట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో తమిళనాడు రాజధాని చెన్నైకు రావాల్సిన కంపెనీలు హైదరాబాద్, బెంగళూరుకు తరలి వెళ్లాయి. ఇప్పుడు కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖకు వెళ్ళిపోతున్నాయి అనేది తమిళనాడు వాసుల ఆవేదన. కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖ వైపు చూస్తున్నాయని వారు చెప్పుకొస్తున్నారు. కోయంబత్తూర్ అనేది టైర్ 2 నగరం. అదే స్థాయిలో ఉంది విశాఖపట్నం. అయినా సరే విశాఖకు పరిశ్రమలు వెళ్లిపోతుండడం వెనుక అక్కడి ప్రభుత్వం చూపుతున్న చొరవ కారణ మని తమిళనాడు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏపీ ప్రభుత్వ అనుకూల విధానాలతోనే కంపెనీలు ఏపీ వైపు మొగ్గు చూపుతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి.

# కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ ఫ్రీ జంక్షన్




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం నెలరోజుల్లో ప్రారంభం కానుంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతితో, రూ.1090 కోట్లతో ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సాయిల్ టెస్ట్ జరుపుతున్నారు. నిర్వాసితులకు టీడీఆర్ ఇచ్చేందుకు అంగీకరించారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు.కేబీఆర్ పార్క్ ప్రాంతంలో ట్రాఫిక్ మామూలుగా ఉండదు. ఈ సమస్య పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని తీసుకున్న నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. మరో నెలరోజుల్లోగా ఈ పనులు ప్రారంభం అవుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతి లభించడంతో పనులు త్వరలోనే మొదలవుతాయని భావిస్తున్నారు. రెండేళ్లలో ఈ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఈ ప్రతిపాదిత ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంలో భాగంగా నేల పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి హెచ్-సిటీ ( హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రోగ్రామ్ కిందకు వస్తాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేబీఆర్ పార్క్ చుట్టూ ఉండే భారీ ట్రాఫిక్‌ను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఐటీ కారిడార్ వైపు అంటే మదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మణికొండ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.ఎందుకంటే.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10, 12, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, మాసాబ్ ట్యాంక్ మార్గాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. మరీ ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ఆఫీసు సమయాల్లో గంటల తరబడి వాహనాలు రోడ్ల మీద నిలిచిపోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని భావించిన సర్కార్.. ఈ మార్గంలో సిగ్నల్ ఫ్రీ జంక్షన్ల కోసం 6 ఫ్లైఓవర్లు, 6 అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.ఇందుకు గాను ప్రభుత్వం రూ. 1090 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాంతాన్ని సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా అభివృద్ధి చేయడం వల్ల వాహనదారుల ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. సంవత్సరన్నర క్రితమే నేల పరీక్షలు చేసినా.. భూసేకరణ ఇబ్బందుల వల్ల ప్రాజెక్ట్ పట్టాలెక్కలే దు.ఈ క్రమంలో తాజాగా బల్దియా.. ప్రాజెక్టు వల్ల ఆస్తులు కోల్పోతు న్న వారికి టీడీఆర్ ఇస్తామని హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైం ది. దీంతో ప్రస్తుతం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధి ంచి సాయిల్ టెస్టింగ్ ప్రక్రియను ముమ్మరం చేశారు. దీని ఆధారంగా ఫ్లైఓవర్ల డిజైన్, నిర్మాణ విధానం, పిల్లర్ల ఎత్తును ఖరారు చేయనున్నా రు. మరో రెండు రోజుల్లోనే సాయిల్ టెస్టింగ్ పూర్తి కానుందని, ఈ నేపథ్యంలో వచ్చే నెలలో నిర్మాణానికి సంబంధించిన పనులు మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వల్ల సామాన్య ప్రజలతో పాటు కొన్ని వాణిజ్య సంస్థలుకూడా తమ ఆస్తులను కోల్పోతున్నాయి. ఈ క్రమంలో అధికారులు వీరికి పరిహారం గురించి ఒప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ నగదు పరిహారం కోరితే అక్కడున్న మార్కెట్ రేటుకు 2 రెట్లు ఎక్కువ ఇవ్వనున్నారు.

# సిటీలో రోడ్ల విస్తరణ



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ వాసులకు హెచ్ఎండీఏ తీపి కబురు చెప్పింది. నగరం నుంచి ఓఆర్ఆర్ వరకు ట్రాఫిక్ లేని ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్తగా ఎలివేటెడ్ కారిడార్లతో పాటు.. కొన్ని జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టింది. వ ఇప్పటికే చాలా వరకు ప్రాజెక్టులో మొదలు కాగా.. మరికొన్నింటికి టెండర్లను ఆహ్వానించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో భూ స్థాయిలో 4 లైన్ల రోడ్డును.. దాంతో పాటే 6 లైన్ల రోడ్డుతో రెండు భాగాలుగా అనుసం ధానం చేసే ప్రణాళికలను హెచ్ఎండీఏ చేపట్టింది. హైదరాబాద్ మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం భారీ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా నగరం మధ్యలో నుంచి ప్రయాణ సమయాన్ని తగ్గించేలా 6 లైన్ల రహదారుల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న 3 లైన్ల రోడ్లను 4 లైన్లుగా మార్చే పనులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.ఐటీ కారిడార్‌లో అత్యంత రద్దీగా ఉండే నానక్‌రాంగూడ నుండి గచ్చిబౌలి వరకు ఉ న్న ప్రధాన రహదారిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఇక్కడ సర్వీసు రోడ్డు కాకుండా ప్రధాన మార్గం మూడు వరుసలుగా ఉంది. గచ్చిబౌలి జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ల కారణంగా వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ రహదారిని 4 లైన్ల మార్గంగా మార్చనున్నారు. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 26.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ విస్తరణతో అవుటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం ప్రయాణికులకు సులభతరం కానుంది.కోకాపేట, మణికొండ, పుప్పాలగూడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఎంజీఐటీ నుండి మణికొండ వరకు కొత్త రహదారిని నిర్మించనున్నారు. సుమారు 3.57 కిలోమీటర్ల పొడవునా నిర్మించే ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో 6 లైన్ల రహదారిగా తీర్చిదిద్దనున్నారు. రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టులో రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు, వరద నీటి కాలువలు, ఆధునిక ల్యాండ్‌స్కేపింగ్‌ను ఏర్పాటు చేస్తారు.

ఇది పూర్తయితే గండిపేట పరిసర ప్రాంతాల నుండి నగరంలోకి వచ్చే వాహనదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది.బంజారాహిల్స్ ఐసీసీసీ టవర్ నుండి శిల్పా లేఅవుట్ వరకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ నగర రవాణా వ్యవస్థలో కీలక మలుపు కానుంది. రూ. 1,656 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ కారిడార్ ద్వారా బంజారాహిల్స్ నుండి గచ్చిబౌలి వరకు ఎక్కడా సిగ్నల్స్ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ మార్గంలో ఫిల్మ్ నగర్, టీహబ్, ఐటీసీ కోహినూర్ వంటి కీలక జంక్షన్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. భూస్థాయిలో.. ఎలివేటెడ్ విధానంలో 4, 6 వరుసలుగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం ద్వారా హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు దాదాపుగా తొలగిపోనున్నాయి.

# ఒక వైపు సొంత జిల్లా.. మరోవైపు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నారు. మున్సిపోల్స్‌లో భారీసంఖ్యలో మున్సిపల్, కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం, జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్‌చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది.అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూల ఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్న వారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు సూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్‌గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు.ఇలాంటి సమయంలో ఇన్‌చార్జ్‌లుగా ఉ న్న మంత్రు లు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది.

అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూ డాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టా రు. ఇది తమకు ఒక టాస్క్‌గానే ఉంటుందని కొందరు మంత్రులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు ఒక మంత్రికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడం వల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కేడర్‌ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# మావోయిస్టుల లొంగుబాటు..

**కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలనే ఈ నిర్ణయం!**

**లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాస పథకం..**

**గోదావరిఖని,తెలంగాణ దిశ :** లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాస పథకం.. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్క ృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివా రం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని లొంగిపోయారని వెల్లడించారు. తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకున్నా మన్నారు. మిలీషియా,



కోరియర్, సాంస్క ృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులని తెలిపారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారన్నారు. ధర్మాజీ శ్రీకాంత్, పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె (క్ష్మ), మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు లొంగిపోయారు.తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలి..: శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణకి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారని తెలిపారు. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్ల యితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుందని, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం. ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్‌లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో – బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభం



**పెగడపల్లి,తెలంగాణ దిశ:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్ క్లస్టర్ పరిధిలోని రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాజారాం పల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో ఎల్లాపూర్ క్లస్టర్ పరిధిలోని ఎల్లాపూర్, రాజరాం పల్లి, రాంభద్రుని పల్లి, కీచులాటపల్లి గ్రామాల రైతులకు ఫార్మర్ రిజి(ష్ట్రీ (కేవైసీ) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజారాం పల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ ఎగుర్ల మహేంధర్, పంచాయతి కార్యధర్శి శీలం నరేంధర్, వ్యవసాయ విస్థరణ అధికారి అక్షయ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపెల్లి రాజేంధర్ రెడ్డి, వార్డు సభ్యులు మందశ్రీనివాస్‌గౌడ్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సిబ్బంది ధర్నా

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** గంజాయి ముఠా కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం ఎదుట ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ధర్నాకు దిగారు. దీంతో ఈ కేసు మరో మలుపు తిరిగింది. ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ సౌమ్యకు న్యాయం జరగాలంటూ ఎక్సైజ్ కార్యాల యం ఎదుట ఎక్సైజ్ ఉద్యోగులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గంజాయి నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ శాఖలో ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బంది పై ఒత్తిళ్లు, వేధింపులు ఎక్కువయ్యాయని సిబ్బంది వాపోతున్నారు. గంజాయి విషయంలో కింది స్థాయి సిబ్బంది పై ఎక్సైజ్ సీఐల వేధింపుల పై ఉద్యోగులు ఎక్సైజ్ సూపరిండెంట్ ను మల్లారెడ్డిని నిలదీశారు.

# 19 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ హైదరాబాద్‌లో సొంతింటి కల కలిగిన వారి కోసం 289 రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నల్లగండ్ల, మియాపూర్, బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ ఫ్లాట్లను పారదర్శకమైన ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. సింగిల్ బెడ్రూమ్ ధరలు రూ. 13 లక్షల నుండి ప్రారంభం కాగా.. డబుల్ బెడ్రూమ్ ధరలు రూ. 19 లక్షలుగా నిర్ణయించారు. దరఖాస్తుదారులు జనవరి 31 లోపు టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలి. ఫిబ్రవరి 4, 5 తేదీల్లో లాటరీ డ్రా నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ నిబంధన కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి ప్రకటన విడుదల చేసింది. మంగళవారం (21-01-2026) నోటిఫికేషన్ జారీ చేస్తూ.. హైదరాబాద్ నగర పరిధిలోని కీలక ప్రాంతాల్లో నిర్మితమైన ఫ్లాట్లను లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ప్రకటించింది.ఈ పథకంలో భాగంగా పోచారం, బండ్లగూడ, మేడ్చల్ మల్కాజ్‌గిరి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న ఫ్లాట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 1ఃఊఐ, 2ఃఊఐ ఫ్లాట్లు వివిధ విస్తీర్ణాల్లో అందుబాటులో ఉండగా.. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ధరలను నిర్ణయించారు. మొత్తం 289 ఫ్లాట్స్‌ను ఈ వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీజీఆర్ఎస్సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. 1ఃఊఐ ఫ్లాట్ల విస్తీర్ణం సుమారు 523 నుంచి 645 చదరపు అడుగులు కాగా.. వాటి ధరలు రెగ్యులర్ ఫ్లాట్స్‌కు సుమారు రూ. 13 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు నిర్ణయించారు. అలాగే 2ఃఊఐ ఫ్లాట్లు 761 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. రెగ్యులర్ ఫ్లాట్ల ధరలు రూ.19 లక్షలుగా నిర్ణయించారు. ఇక మోడల్ ఫ్లాట్ల ధరలు ఒక చదరపు అడుగుకి రూ.2750 నుంచి రూ. 2500లుగా నిర్ణయించారు.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు ఒక చదరపు అడుగుకి రూ.3200లుగా నిర్ణయించారు. ప్రతి ఫ్లాట్‌కు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాలతో పాటు పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఫ్లాట్ల కేటాయింపు పూర్తిగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో జరగనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఫిబ్రవరి 4 మరియు 5 తేదీల్లో లైవ్ లాటరీ డ్రా నిర్వహిం చనున్నారు. ఈ లాటరీ డ్రాను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో.. పూర్తి పారదర్శకత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో దరఖా స్తుదారుడి ఆదాయం నెలకు.. 1ఃఊఐ ఫ్లాట్లకు రూ. 35,000, ఫ్లాట్లకు రూ. 50,000గా నిర్ణయించారు. వీటితో పాటు.. నో హౌస్ సర్టిఫికేట్ ను డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు.. ప్రాజెక్ట్ సైట్ లో సమర్పిం చాల్సి ఉంటుంది. దరఖాస్తుదారు, వారి కటుంబ సభ్యులకు కొత్త జీహెచ్ఎంసీ పరిధిలో ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదని కండీషన్ పెట్టారు. వీటితో పాటు.. దరఖాస్తుదారుడు ఒక కుటుంబం నుంచి ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించాలి. ఆస్తిని ఇతరులకు బదిలీ చేయడానికి తప్పనిసరిగా లాక్ ఇన్ పిరియడ్ 5 ఏళ్ల వరకు ఉంటు ందన్నారు.ఇక రిజిస్ట్రేషన్




చేసుకునే వారు సింగిల్ బెడ్రూం ఫ్లాట్స్ కు టోకెన్ అడ్వాన్స్ రూ.లక్ష.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు టోకెన్ అడ్వాన్స్ రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి గడువు జనవరి 31 సాయంత్రం 5 గంటల వరకు ఇచ్చారు. లాటరీలో ఎంపిక కాకపోయిన వారికి ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ప్రకటించి ంది.ఇక ఈ ఫ్లాట్లు నగరంలోని ఐటీ కారిడార్లు, రాఖీఖీ, మెట్రో, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సమీపంలో ఉండటం ప్రత్యేక ఆకర్ష ణగా నిలుస్తోంది. స్వగృహ వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసు కోవచ్చని.. సందేహాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబా టులో ఉంచామని అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే... పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ధరల మధ్య ప్రభుత్వ ఆధ్వర్యంలో నమ్మకమైన గృహావకాశం పొందే అవకాశంగా ఈ స్వగృహ ఫ్లాట్ల విక్రయం నిలవనుంది. సొంతింటి కలతో ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందని చెప్పవచ్చు.




నటన రాదు అయిన స్టార్ అయ్యాడు..


# జాన్ అబ్రహంపై రిమీ సేన్ సంచలన వ్యాఖ్యలు





'ధూమ్', 'హంగామా', 'ఫిర్ హేరా ఫేరీ' వంటి సూపర్ హిట్ సినిమాలతో 2000వ దశకంలో బాలీవుడ్ యువతను ఆకట్టుకున్న అందాల నటి రిమీ సేన్ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉండి దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న రిమీ సేన్ తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ బాలీవుడ్ స్టార్ హీరో జాన్ అబ్రహం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కెరీర్ ప్రారంభంలో జాన్ అబ్రహం ఒక మోడల్ మాత్రమేనని, అతనికి నటన అస్సలు రాదని రిమీ సేన్ స్పష్టంగా చెప్పడం గమనార్హం. అయితే తన పరిమితులను అర్థం చేసుకుని తెలివిగా పాత్రలు ఎంచుకోవడం వల్లే జాన్ అబ్రహం స్టార్ స్థాయికి చేరుకున్నాడని ఆమె వ్యాఖ్యానించారు. తన నటనపై విమర్శలు వచ్చినా వాటికి స్పందించకుండా, తన బాడీ, లుక్స్ హైలైట్ అయ్యేలా ఎక్కువగా యాక్షన్ సినిమాలనే ఎంచుకుని ప్రేక్షకులు వేలెత్తి చూపే అవకాశమే ఇవ్వలేదని, ఇది అతని (స్ట్రాటజీ అని రిమీ సేన్ వివరించారు. ఒక్కసారి క్రేజ్ వచ్చాక కెమెరా ముందు అనుభవంతో మెల్లమెల్లగా నటన కూడా నేర్చుకున్నాడని, తర్వాత నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేయగలిగాడని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం జాన్ అబ్రహం కేవలం నటుడిగానే కాకుండా మంచి బిజినెస్‌మ్యాన్‌గా కూడా ఎదిగాడని, ప్రొడక్షన్ రంగంలోకి వచ్చి కంటెంట్‌కు ప్రాధాన్యం ఉన్న హిట్ సినిమాలను నిర్మిస్తున్నాడని ప్రశంసించారు. 2004లో సంజయ్ గాఢ్వి దర్శకత్వంలో వైఆర్‌ఎఫ్ బ్యానర్‌పై వచ్చిన 'ధూమ్' సినిమా అప్పట్లో బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిందని, అదే యాక్షన్ ఫ్రాంచైజీకి బీజం వేసిందని రిమీ సేన్ గుర్తు చేశారు. ఆ సినిమాలో అభిషేక్ బచ్చన్ భార్య పాత్రలో రిమీ సేన్ నటించగా, జాన్ అబ్రహం నెగెటివ్ రోల్‌లో అదరగొట్టాడు. ఇక జాన్ అబ్రహం తాజా చిత్రాల విషయానికి వస్తే, చివరిగా 'టెహ్రాన్' అనే స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో కనిపించి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో ప్రేక్షకులను అలరించాడు. ప్రస్తుతం అరుణ్ గోపాలన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'తారిఖ్' సినిమాలో నటిస్తున్నాడు. ఇదిలా ఉండగా, రిమీ సేన్ తెలుగులో కూడా తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. మెగాస్టార్ చిరంజీవికి జోడీగా 'అందరివాడు' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు రిమీ సేన్. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ జాన్ అబ్రహం కెరీర్‌పై కొత్త చర్చకు దారితీస్తున్నాయి.

# చరణ్ పెద్దిలో మృణాల్ స్పెషల్ సాంగ్






సీతా రామం సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిలో ఆమె ఓ ఐటెం సాంగ్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్‌ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్‌లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్‌ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్‌గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్‌కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్–అట్లీ కాంబినేషన్‌లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# తరుణ్ భాస్కర్ హీరోగా కొత్త ప్రయోగం




'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది?' వంటి డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన హీరోగా, ఈషా రెబ్బ హీరోయిన్‌గా నటించిన ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా విడుదల చేయగా, నేటివిటీ, ఎటకారాలు, రిలేషన్‌షిప్ డ్రామాతో నిండిన ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంటోంది. ట్రైలర్‌ను గమనిస్తే, పెళ్లైన తర్వాత భార్యాభర్తల మధ్య సహజంగా వచ్చే చిన్నచిన్న గొడవలు, భర్త ఇగో వల్ల భార్య ఎదుర్కొనే సమస్యలు కథకు కేంద్రబిందువుగా కనిపిస్తున్నాయి.

మీరు లాస్ట్ చూసిన సినిమా ఏది?" అంటూ పెళ్లి చూపుల సన్నివేశంతో ప్రారంభమయ్యే ట్రైలర్, ఆ తర్వాత చేపల పేర్లతో సాగే హాస్యభరితమైన సీన్స్‌తో ప్రేక్షకులను నవ్విస్తుంది. పెళ్లికి ముందు, తర్వాత వచ్చే మార్పులు, భర్త పెత్తనం చెలాయించాలనుకోవడం, ఆ ఇగోతో ఇబ్బంది పడే భార్య చివరకు ఎలా స్పందించింది? అనే కొత్త కోణంతో కథను నడిపించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. ఎంత కొట్టినా, ఎంత భరించినా చివరకు భార్య ఒక్కసారి తిరగబడితే పరిస్థితి ఎలా మారుతుంది? భర్త ఈగోకు భార్య ఇచ్చే సమాధానం ఏంటి? అన్నదే ఈ సినిమా ప్రధానాంశంగా కనిపిస్తోంది. ముఖ్యంగా "మన గోదారోళ్లకు ఎటకారాలు సూటైనట్టు ప్రతీకారాలు సూట్ కావురా" అంటూ బ్రహ్మాజీ చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. కామెడీతో పాటు ఎమోషన్‌ను బ్యాలెన్స్ చేస్తూ, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే కథతో 'ఓం శాంతి శాంతి శాంతిః' తెరకెక్కినట్లు తెలుస్తోంది.

దర్శకుడిగా తనదైన శైలితో అలరించిన తరుణ్ భాస్కర్, హీరోగా కూడా అదే నేచురల్ యాక్టింగ్, టైమింగ్‌తో మెప్పించనున్నాడనే అభిప్రాయం ట్రైలర్ చూస్తే కలుగుతోంది. భార్యాభర్తల మధ్య జరిగే ఈ సరదా, సీరియస్ సంగతుల మేళవింపు చివరకు ఏ మలుపు తిరుగుతుందో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే అన్న ఆసక్తిని ట్రైలర్ ప్రేక్షకుల్లో కలిగిస్తోంది.

# ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం



తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# మగాళ్ల మీద జాలిపడేదెవ్వరు అంటోన్న కీరవాణి.. 'పురుష' సాంగ్



పవన్ కళ్యాణ్ హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం పురుష. సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రతీ మగాడి యుద్ధం (విజయం) వెనుక ఓ ఆడది ఉంటుంది. స్వేచ్ఛ కోసం భర్త చేసే అలుపెరుగని పోరాటం.. దమ్ముంటే నన్ను టచ్ చెయి అంది. ఒక్క రాంగ్ బటన్ నొక్కితే రిజల్ట్ ఇలా ఉంటుందా భయ్యా అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లు ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రతీ పోస్టర్‌తో క్యూరియాసిటీ పెంచేస్తున్న మేకర్స్ తాజాగా ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి పాడిన మగాళ మీద జాలిపడేదెవ్వను పాటను విడుదల చేశారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాట మగాళ్లకు కనెక్ట్ అవుతూనే.. ఆడవాళ్లను ఆలోచించేలా చేస్తుందని లిరిక్స్ చెబుతున్నాయి. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలువనుందని చెప్పకనే చెబుతున్నాయి సాంగ్ విజువల్స్. ఇప్పటికే షేర్ చేసిన పోస్టర్లలో పవన్ కల్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ డిఫరెంట్ అవతారాల్లో కనిపిస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. మొత్తానికి బ్రహ్మచారి భర్తగా మారిన తర్వాత కదనరంగంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయనే నేపథ్యంలో ఫన్నీ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి.

# చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు

## అవసరానికి మించి పొగడ్తలు అవసరమా
## నటుడు, దర్శకుడు రవిబాబు



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్‌లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్‌లకు రానని చెప్పారు. కొన్ని సినిమాల్లో నన్ను విలన్‌గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు. తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్‌కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు. 'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్‌గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్‌లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను. ఈ సినిమా చూసి మరో మహిళ ఫోన్ చేశారు. శరీరం లేని వ్యక్తి, కళ్లకు కనిపించని వ్యక్తి హీరోయిన్‌ను ఎలా కలవాలని అనుకుంటాడు అని నాతో వాదించారు. ఆమెకు నేను ఆ సినిమా కథే అది అని వివరించలేక పోయాను'. 'ప్రేక్షకులు మనం తీసే సినిమాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215